

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


మంగళవారం 22 ఏప్రిల్ 2025


# భూభారతి చట్టం పారదర్శకమైనది



- భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభం
- భూ భారతి తో అధికారాల వికేంద్రీకరణ
- జియో మ్యాప్, జియో కోడ్ లతో పక్కగా హద్దుల నిర్ణయం
- రైతులకు భూమి గుండె కాయ
- భూ సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడతాయి.
- నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ క్రాంతి వల్లూరు



మిగతా 5లో

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే : నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని ఎప్పటికప్పుడు వాహనాల్లో తరలించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సన్నవరి ధాన్యానికి బోనస్ వెంటనే వేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ మండల యువత అధ్యక్షులు సంతోష్ రావు ఇంద్రసేనారెడ్డి సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర బి ఆర్ఎస్ నాయకులు కొల్చారం తాజా మాజీ జెడ్పిటిసి సంతోష్ కుమార్ కొల్చారం తాజా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ చిన్న రాములు బిట్ల నర్సింలు అశోక్ కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ సావిత్రి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిగతా 8లో

## రైతుల భూ సమస్యలను తీర్చే చట్టమే భూ భారతి చట్టం

: కలెక్టర్ రాహుల్ రాజ్





మిగతా 8లో

## 4 కోట్ల 58 లక్షల రూపాయలతో నూతన రహదారులు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





మిగతా 4లో





కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని గిర్మ పూర్. గోపులారం గ్రామాలలోని రెవెన్యూ పరిధిలో కాలువలు. కుంటలు పూడ్చివేసి భూమిని సాగు చేసుకుంటున్నారు. గోపులారంలో ఎకరా ఐదు గుంటల లో సర్వే నంబర్లు3 . 12. 13. 14 పూర్వకాలము నుండి పట్టా భూముల్లో ఉంది

## కనుమరుగవుతున్న కాలువలు కుంటలు

రైతులు వారి అవసరాల కోసం భూమి పాడు కాకుండా కుంటను ఏర్పాటు చేసుకున్నరు. కానీ ప్రస్తుతం హైదరాబాద్ కు చెందిన ప్రైవేటు వ్యక్తులు ఆ భూమిని కొనుగోలు చేసి తన పట్టా భూమి అంటూ. చెట్లు తొలగించి కుంట కట్టను జెసిబి ల ద్వారా తీసివేసి కుంటను లెవెల్ చేసుకుంటున్నారు. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇస్తే ప్రస్తుతానికి ఆ పనులు నిలుపుదల చేశారు. నేషనల్ హైవే పక్కన గిర్మాపూర్ శివారులో నీటిపారుదల కాలువ ఆయకట్టు కోసం మల్కాపూర్ చెరువు నుండి పొలాలకు ఉంది. కాలువ పక్కనే ధాబా జనరేటర్ ఏర్పాటు చేశారు. కాలువకు రెండు మీటర్ల దూరం ఎలాంటి నిర్మాణాలు చేయకూడదు అని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. డాబా నుండి వచ్చే మురికి నీటిని. వ్యర్థ పదార్థాలను చెత్తను కాలువలో వేస్తున్నారు. కాల్వ పక్కనే చిన్న చిన్న షెడ్ల నిర్మాణాలు కూడా చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా అనుమతి లేని నిర్మాణాలకు. వ్యర్థ పదార్థాలు నీటి కాలువలో వేస్తున్న వారికి రెండు నోటీసులు ఇచ్చామని తెలిపారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి కుంటలను కాల్వలను కాపాడాలని రైతులు కోరుకుంటున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



పాపన్నపేట మేజర్ న్యూస్: ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసగా మారి పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బాచారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన రావుగారి ఆంజనేయులు(40) గత కొన్నేళ్లుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొన్నేళ్ల కిందట ఇంద్రేశంలో రేకుల ఇళ్లు నిర్మించుకున్నాడు.ఇంటి నిర్మాణం కోసం కొంత అప్పు అయింది.ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో మద్యానికి బానిసగా మారాడు.ఈ నెల 19న గ్రామంలో బంధువుల ఫంక్షన్ లో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చాడు.అదే రోజు సాయంత్రం గ్రామ శివారులోనీ చేను వద్ద పురుగు మందు సేవించాడు.అటుగా వెళ్లిన వారు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడికి భార్యతో పాటు కూతురు, ఇద్దరు కుమారులు, ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## అంబేద్కర్ చత్రపతి శివాజీ విగ్రహ పరిసరాలను సందర్శించిన భక్కి వెంకటయ్య – ఇద్దరూ మహనీయులే ఎవరిని కించపరచకూడదు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామంలో గత కొన్ని రోజులుగా కొల్చారం బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం మరియు చత్రపతి శివాజీ విగ్రహ భూమి పూజ నిర్వహించిన స్థలంలో ఘర్షణ వాతావరణం నెలకొంది ఈ విషయం పట్ల మండల అధికారులు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ సిఐ రామకృష్ణారెడ్డి డి.ఎస్.పి ప్రసన్నకుమార్ విగ్రహాల విషయాలపట్ల ఇరు వర్గాలను కూర్చోబెట్టి సంప్రదింపులు జరిపిన కొలిక్కిరాని వైనం నడిరోడ్డుపై విగ్రహాలు పెడితే చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పిన వినకుండా మొండి వైఖరి కీ వెళ్లిన వైనం సోమవారం రోజున రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రెండు విగ్రహాల లను సందర్శించి పరిశీలించారు ఏదైనా విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు సరైన నిర్ణయం తీసుకోవాలని ఎటువంటి కలహాలు లేకుండా అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలని చత్రపతి శివాజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇద్దరు మహనీయులే ఎవరిని కించపరచవద్దని తెలియజేశారు పై అధికారులతో మాట్లాడి సమస్యపై సరైన న్యాయం జరిగే విధంగా పరిష్కరిస్తామని తెలియజేశారు గ్రామంలోని పెద్దలు కూర్చొని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రసన్నకుమార్ సిఐ రామకృష్ణారెడ్డి ఎస్సై మహమ్మద్ గౌస్ మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మల మైసయ్య జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య, జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్ ఎమ్మార్పీఎస్ మాధవి తూప్రాన్, జైవర్ధన్ , బి ఎస్ పి, నర్సాపూర్, సత్యనారాయణ, షేకులు, శివయ్య, ఏసేపు, కృష్ణ, అశోక్, కొల్చారం గ్రామస్తులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పరామర్శ



నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేకలి బాలయ్య మరణించడంతో సోమవారం వారి స్వగ్రాహానికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఖేడ్ మాజీ ఎంపీపీ రమేష్ చౌహన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధా కిషన్ జమ్మికుంట మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి రామిరెడ్డి మాజీ ఎంపిటిసి కృష్ణ ఎర్ర రవి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ శ్రీహరి జకరయ్య శివ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల సాగును పరిశీలించిన సౌదీ అరేబియా దేశ రైతులు



కొండాపూర్ మేజర్ న్యూస్: జొన్న పంట సాగు చేసి అధిక లాభాలు పొందుతున్న హరిదాస్ పూర్ రైతుల పంట పొలాలను ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు సౌదీ అరేబియా రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు సౌదీ అరేబియా రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి సాగు విధానాన్ని రైతులకు దిగుబడిన అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏడిఏ వెంకటలక్ష్మి. ఏవోలు గణేష్. ప్రతిభ. ఏఈఓ రవి. రైతులు నర్సింలు. గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలి

### : తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రి



తూప్రాన్ మండలం సంబంధించిన రాజీవ్ యువ వికాస్ స్కీంకు దరఖాస్తు చేసుకున్నారో వారు దరఖాస్తు ఫారం(ఆన్లైన్ ప్రింట్ కాఫీ) మరియు దానికి జత చేసినటువంటి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, మరియు ఇతర సర్టిఫికెట్లు జత చేసి ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కౌంటర్లు ఇవ్వాలని తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రి తెలిపారు ,

## కొల్చారంలోని అంబేద్కర్ శివాజీ విగ్రహాల పరిసరాలను పరిశీలించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామంలో నడిరోడ్డుపై చేపట్టిన అంబేద్కర్ శివాజీ విగ్రహాల సమస్యల పరిసరాలను పరిశీలించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏవైనా విగ్రహాలు ఏర్పాటు చేసే సరైన నిర్ణయాలు తీసుకోవాలని ఎవరికీ ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలు చేపట్టాలని ఎవరికైనా ఇబ్బంది కలిగించే కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన నిర్ణయాలు తీసుకొని చర్యలు చేపడతామని తెలిపారు ఎవరైనా ఇష్ట తిరిగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన కేసులుచేయాలని డి.ఎస్.పి ప్రసన్నకుమార్ కు తెలిపారు ఏవైనా సమస్యలు ఉంటే ఊర్లో కూర్చొని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు కాళీ ప్రదేశాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలి రోడ్డు మధ్యలో విగ్రహాలు పెడితే వచ్చిపోయే వాహనాలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు ఈ



కార్యక్రమంలో డి ఎస్ పి ప్రసన్నకుమార్ సిఐ రామకృష్ణారెడ్డి కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కొల్చారం గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం : అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



మునిపల్లి మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు వరంగల్ జిల్లాలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు సంబంధించి సోమవారం నాడు మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామ శివారులో గల శ్రీ సాయి గార్డెన్ లో వాల్ పోస్టర్ ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంటి క్రాంతి కిరణ్ స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఆయన ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో వృద్ధులకు పింఛన్లు, రైతులకు రైతుబంధు, కళ్యాణ లక్ష్మి పథకం లో భాగంగా తులం బంగారం, నిరుద్యోగ భృతి, ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పూర్తి గా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ప్రభుత్వంపై విరుచుక పడ్డారు. అలాగే గ్రామాల్లో నీటి ఎద్దడి ఉన్నప్పటికీ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా నీటిని ఎందుకు అందించకపోవడం లేదని ఆయన ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ హయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఆరుగ్యారంటీల పథకాలతో గ్యారెంటీ లేని పథకాలుగా మారాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలందరూ గత కెసిఆర్ ప్రభుత్వమే బాగుండేనని ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వచ్చిందని ప్రజలు ఇప్పుడు మోసపోయమని అంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు భారీగా తరలిరావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, పైతర సాయికుమార్, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్, మాజీ ఎంపిటిసిలు వెంకటేశం, శివకుమార్, మాజీ సర్పంచులు రమేష్, విట్టల్, శంకర్, శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచులు సంగమేశ్వర్, దత్తు గౌడ్, రమేష్, నాయకులు రామచంద్ర రావు పంతులు, ఖుతుబోద్దీన్, మౌలానా, డాక్టర్ సుల్తాన్, తుడుం సుభాష్, తుడుం దుర్గయ్య, సిరాజ్, మొగులయ్య, నాగన్న, శేఖర్, భాగన్న, పవన్ రెడ్డి, భాస్కర్, మల్లేశం, పాండు, హఫీస్, ఆనంద్, నవీన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

● సన్నబియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం ● నియోజకవర్గ అభివృద్ధికి రూ 5 కోట్లు మంజూరు
● సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత

గజ్వేల్ మేజర్ న్యూస్ : పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ 5 కోట్లు మంజూరీ చేయగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి మొదటి విడతగా రూ లక్ష చొప్పున



అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతుండగా, త్వరలోనే రేషన్ కార్డులు



అందించనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి పనిచేస్తుండగా, ఎస్సీ వర్గీకరణ, కుల గణన, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రూ 2 లక్షల పంట రుణమాఫీ, ఖాళీ పోస్టుల భర్తీ వంటి సాహసోపేత నిర్ణయాలతో కాంగ్రెస్ సర్కార్ అన్ని వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, కుంట్ల లక్ష్మారెడ్డి మాజీ కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, నేతలు పూడెం శ్రీనివాస్ రెడ్డి, సత్యం, కన్నా యాదవ్, పొద్దుటూరి వేణు, గుండు లక్ష్మణ్, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్, శివారెడ్డి, మల్యాల భద్రయ్య, అక్కరం యాదగిరి, శేఖర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలతో సహా వాగులో దుంకి ఆత్మహత్యకు పాల్పడిన తల్లి

- తల్లిని రక్షించిన స్థానికులు - ఇద్దరు పిల్లలు మృతి



తూప్రాన్ మేజర్ న్యూస్ : ఓ తల్లి తన ఇద్దరు కుమార్తెలతో సహా హల్దీ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన హృదయ విదారక ఘటన తూప్రాన్ లో చోటు చేసుకుంది. తల్లి తల్లిని స్థానికులు రక్షించగా పిల్లలు మృతి చెందారు. ఇటీవల ఇటువంటి ఘటనలు చాలా చోట్ల చోటు చేసుకోవడంతో ముఖ్యంగా చిన్నారులే బలైతున్న ఘటనలను తీవ్రంగా కలిసి చేస్తున్నాయి. మానవత్వం మంట కలిసిపోతుంది. ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న పిల్లలను పొట్టన పెట్టకొని తల్లి మాత్రం బతికి బట్ట కట్టింది. అయినా ఏం లాభం. సమాజంలో ఇలాంటి ఘటనలు పునరుతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. స్థానికులు ఎస్సై శివానందం తెలిపిన వివరాల ప్రకారం మాసాయిపేట చిన్న వడ్డేపల్లి మమత కుటుంబ కళాల కారణంగా కలిగారి ఇంటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం తన ఇద్దరు కుమార్తెలు పూజిత(7) తేజస్విని (5) లతో కలిసి హల్దీ వాగులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు గమనించే లోపు పిల్లలు గల్లంతయ్యారు. తల్లిని రక్షించగా, కాసేపటికి పిల్లలను గుర్తు చేయాలి లభించాయి. హృదయాలను పోస్టార్టం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని తయారు చేస్తున్నట్టు ఎస్ఐ శివానందం తెలిపారు. కాగా ఉమ్మడి తూప్రాన్ మండలంలో ఏదో రూపంలో రోజుకో ప్రాణం మాత్రం పోతోంది.

# రెండు కార్లు ఢీ... ఇద్దరితో సహా ఏడాది బిడ్డ దుర్మరణం

- కౌడిపల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఒకరికి కాలు విరగగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలు

కౌడిపల్లి మేజర్ న్యూస్: అతి వేగంతో, అజాగ్రత్తతో నడపడం వలన రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ముగ్గురు మృతి చెంది ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన కౌడిపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గేటు సమీపంలో ఆదివారం అర్థాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే హైదరాబాద్ షాపూర్ నగర్ కు చెందిన ఆల్టో కారులో మహమ్మద్ అలీ మరియు తన పిల్లలతో సహ తొమ్మిది మంది కలిసి కారులో ప్రయాణిస్తూ మెదక్ వైపు వెళ్తుండగా అదే సమయంలో రాయిలాపూర్ గ్రామానికి చెందిన హరీష్ రెడ్డి రాయిలాపూర్ నుండి నర్సాపూర్ వైపు వెళుతుండగా వెంకట్రావుపేట్





సమీపాన అతివేగంతో రెండు కార్లు ప్రమాదవశాత్తు రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో షాపూర్ నగర్ కు చెందిన మహమ్మద్ అలీ 45 అజీమా బేగం 40 మహమ్మద్ గౌస్ తో పాటు ఏడాది బిడ్డ కూడా మృతి చెందారు. మిగిలిన ఆరుగురు సహనా బేగం, ఇరాన్ షాహిన్, హలీమా, మహమ్మద్, చిన్నారులు నీలాఫర్ (ఆరు నెలలు) జూనెర (నాలుగు నెలలు) తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. మరియు రైలాపూర్ కు చెందిన హరీష్ రెడ్డి కాలు విరగడంతో చికిత్స కోసం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సిఐ జాన్ రెడ్డి , ఎస్సై రంజిత్ రెడ్డి సందర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా సీతారామచంద్రస్వామి పున ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని రామాలయంలో సీతారామచంద్రస్వామి పునః ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి.. ఉదయం నుండి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో గణపతి పూజ ధ్వజారోహణం పుణ్యాహవచనం. అఖండ దీప స్థాపన. అగ్ని ప్రతిష్ట నవగ్రహ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేకంగా హోమం పూజా కార్యక్రమాలు చేశారు.. ఈ కార్యక్రమానికి చిలుకూరి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ గారు హాజరై ప్రవచనాలు చెప్పారు.. పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో మహిళలు యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.. భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి స్వప్న కనకరాజు ఆలయ కమిటీ బాధ్యులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి : స్థానిక ఎస్సై శంకర్



పెద్ద శంకరంపేట్.. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ దగ్గర సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో జరుగుతున్న మోసాల గురించి బెట్టింగ్ యాప్స్ గురించి ప్రజలు ఎలా మోసపోతున్నారు వారికి సంబంధించిన జాగ్రత్తలను వివరించారు.. ఐపీఎల్ లో యువత బెట్టింగ్ పెట్టి చాలామంది మోసపోయి వారి డబ్బులను కోల్పోతున్నారు అన్నారు.. వేసవి సెలవులలో పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి సంప్రదాయాలను

ప్రతి ఒక్కరు పాటించాలి.. హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి మహాస్వామి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి మహా స్వామి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలో శ్రీ సీతారామచంద్రస్వామి పునః ప్రతిష్ఠ విగ్రహ మహోత్సవాలలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. అనంతరం మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మాన్ని ప్రస్తుతం ప్రపంచం మొత్తం పాటిస్తున్నాయన్నారు.. భారతీయ సంస్కృతి ఎంతో గొప్పదని మన యొక్క పండుగ విశిష్టత గురించి ఆయన వివరించారు.. మన పండుగలు శాస్త్ర యుక్తంగా తిథి ప్రకారం వస్తాయని పండుగల యొక్క విశిష్టత గురించి వివరించారు. మానవజన్మ ఎంతో గొప్పదని జీవితాన్ని సార్థకత చేసుకోవాలని అన్నారు.. ప్రస్తుతం మానవులు తప్పులు చేస్తున్నారని మన సనాతన ధర్మాన్ని కాపాడుకోవడంతోపాటు భవిష్య తరాలకు కూడా మన పండుగలను మన సంస్కృతిని సాంప్రదాయాలను వివరించాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు.. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భూభారతి చట్టం పారదర్శకమైనది

● భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభం ● భూ భారతి తో అధికారాల వికేంద్రీకరణ
● జియో మ్యాప్,జియో కోడ్ లతో పక్కా గా హద్దుల నిర్ణయం
● రైతులకు భూమి గుండె కాయ ● భూ సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడతాయి. ● నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
● భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూ-ర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. సోమవారం మొగుడుంపల్లి మండలలోని ప్రైవేట్ ఫంక్షనల్ లో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ మాధురి ,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని



గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.



రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో ఆర్డీవో రామిరెడ్డి, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు సదాశివపేట పట్టణంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాసంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోడూరు అంజయ్య, సాతాని శ్రీశైలం, ఆకుల శివకుమార్, శ్రీనివాస్, నజీర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగుల విజయ్ కుమార్, వాదోని రాజు, బరాడి శివ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సదాశివపేట మండల శాఖ అధ్యక్షులు కర్ణం ఆదిత్య ఆధ్వర్యంలో నూతన మండల (సంఘటన సంరచన) ఎన్నిక గురించి సన్నాహక సమావేశం ఇష్తితాబాధ్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రాజు గౌడ్ హాజరై మండల కమిటీకి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దర్జీ సుధాకర్, కార్యవర్గ సభ్యులు అంబదాస్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు వీర కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులులు ఏ శ్రీకాంత్, ఎం శ్రీకాంత్, సీనియర్ నాయకులు హరీష్, జగనాథ్ రెడ్డి, నాగరాజు, భరత్, మొగులయ్య, మధు, శేఖర్, రాజిరెడ్డి, కాశినాథ్, సత్యనారాయణ, లక్షణ్, ప్రసాద్, అనిల్, మోహన్ చారి, ఆనంద్ రెడ్డి, రమేష్, కుమార్, రమేష్, యువమోర్చ అధ్యక్షులు ప్రశాంత్, గ్రామ అధ్యక్షులు సంగమేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తూప్రాన్ లో కొనుగోలు కేంద్రం ప్రారంభం : పిఎసి చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మనోహరాబాద్ మండల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి నేత మహేందర్ రెడ్డి కావేరి వెంకటరెడ్డి తూప్రాన్ మనోహరాబాద్ మండల యూత్ అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి నవీన్ ముదిరాజ్ రఘుపతి గారు భగవాన్ రెడ్డి ఫ్యాక్స్ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి జావిద్ పాషా నాగులపల్లి సత్యనారాయణ కావేరి శ్రీనివాస్ రెడ్డి నాగరాజు గౌడ్ మల్లేష్ యాదవ్ ధనరాజ్ అజార్ బాబా చారి నరసింహులు రావెల్లి కృష్ణ నర్సింగ్ రావు రామస్వామి సమీర్ షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న వారి తండ్రి చీల బస్వరాజు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం నాడు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చీల మల్లన్న మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి మా తండ్రి జ్ఞాపకార్థం స్థానిక గాంధీ చౌక్ వద్ద అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, సదాశివపేట పట్టణ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పట్టణంలో వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి తన వంతు సహకారం అందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడగామ శ్రీశైలం, ఈశ్వర్, మల్లయ్య స్వామి, చందు, నాగు, ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు ఆకుల శివ, ఉల్లిగడ్డ శాంత్ కుమార్, వాదోని రాజు, శ్రీనివాస్, గంధిగా రాజు, కోడూరి అంజయ్య, సాతాని శ్రీశైలం, శ్రీధర్ రెడ్డి, డప్పు నరసింహులు, నాసిర్, జబ్బర్, నాగుల విజయ్, బారడి శివ, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి అవగాహన సదస్సును విజయవంతం చేయాలి : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లో ఈనెల 22వ తేదీన నిర్వహించబోయే భూభారతి సదస్సులు విజయవంతం చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ కార్యాలయ అధికారులకు పలు సూచనలు చేశారు.. భూభారతి సదస్సుకు అధిక సంఖ్యలో రైతులను హాజరు పరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.. భూభారతి సదస్సు నిర్వహిస్తున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్. ఆర్ఐ రమేష్.. నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో

**- హవేలి ఘనపూర్ మండలం కుచానపల్లి, గజిరెడ్డిపల్లి బూరుగుపల్లి కొనుగోలు కేంద్రాల పరిశీలనలో అదనపు కలెక్టర్ నగేష్**



హవేలి ఘనపూర్ మేజర్ న్యూస్....హవేలీ ఘన్పూర్ మండలంలో పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.సోమవారం హవేలీ ఘన్పూర్ మండలంలో అదనపు కలెక్టర్ నగేష్ బూరుగుపల్లి గజిరెడ్డిపల్లి, కుచాన్పల్లి విస్తృతంగా పర్యటించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రిజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండలంలో కుచాన్పల్లి, ఐకెపి కొనుగోలు కేంద్రం, బూరుగుపల్లి, గజిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేయగా సమర్థవంతంగా కొనుగోలు జరుగుతున్నట్లు , నిర్వాహకుల ద్వారా తెలుసుకొని ధాన్యం కొనుగోలు లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలనిఆదేశించారు. .కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో , అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఫ్రీ సమ్మర్ క్యాంప్

**- ఏప్రిల్ 24 నుండి మే నెల 15 ను వరకు పాఠశాల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంఈఓ కృష్ణ**

గజ్వేల్ మేజర్ న్యూస్ : మీ పిల్లల్లో నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, ఆలోచనాశక్తిని, సామర్థ్యాలను వెలికి తీసే దిశగా, విలువలను పెంపొందించే దిశగా కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో ఫ్రీ సమ్మర్ క్యాంప్ కి వేదిక కానుంది. 03 నుండి 12 సం,ల పిల్లలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొండి. ఈనెల 24 నుండి మే 15 వరకు సమయం ఉదయం 8 గంటల నుండి 11 గం,ల వరకు నిర్వహించబడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదునాల శ్రీనివాస్ తెలియజేశారు. పాఠశాల కరపత్రాన్ని మండల విద్యాధికారి కృష్ణ, గ్రామ పెద్దలు, తాజా మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్, అశోక్, మహేందర్ రెడ్డి, భాస్కర్, శ్రీశైలం, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్ మండల ప్రాథమిక పాఠశాల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, ఒకటి నుండి 5వ తరగతి వరకు నూతనంగా అడ్మిషన్లు తీసుకొనబడును అని అన్నారు. అలాగే సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది కావున ఇట్టి కార్యక్రమాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల విద్యాధికారి వై కృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో రూపుదిద్దుకున్నాయని చెప్పారు.. ప్రవేట్ స్కూల్ లో లేని విద్యా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నామని ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన టీచర్ చేత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలు, క్రీడలు, యోగ,మెడిటేషన్, శ్లోకాలు,పద్యాలు, అందమైన చేతిరాత, బొమ్మలు గీయడం, విలువలు,సామాజిక స్పృహ,వంటి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మాజీ ఎంపిటిసి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ సమ్మర్ క్యాంపులో పాల్గొనే విధంగా చూస్తామని తెలిపారు. ఇంటిదగ్గర ఎండలో తిరిగి వడ దెబ్బ తెచ్చుకునే బదులు సమ్మర్ క్యాంపులో ఆటపాట లా ద్వారా విద్య నేర్చుకోవడం. వారిలో ఉన్న నైతిక విలువలను సృజనాత్మకతను వెలికి తీయడం సంతోషదాయకమని తెలిపారు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చొరవ అభినందనీయమని తెలిపారు. భాస్కర్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు యోగా ధ్యానం ఆటలు పాటలు విద్యార్థుల్లో ఎంతో మేధస్సును పెంచుతాయి అని అన్నారు. పంచాయతీ






సెక్రెటరీ శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ తరపు నుండి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తామని ప్రధానోపాధ్యాయులు మదునాల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజయ్య యాదవ్, అశోక్, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్, గ్రామ పెద్దలు మహేందర్ రెడ్డి, భాస్కర్, గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు శ్రీశైలం, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, మోహన్ రావు, రహేల, కల్పనా, సాధన, రమ విద్యార్థుల తల్లిదండ్రులు చంద్రమౌళి, శ్వేత తదితరులు పాల్గొన్నారు

# వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాగానోళ్ల విజయ

***వైస్ చైర్మన్ గా కొడిత్యాల ప్రభాకర్ గుప్తా - మార్కెట్ కమిటీ సమావేశం మందిరంలో బాధ్యతల స్వీకరణ***
***-సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లకు సన్మాన కార్యక్రమం***

గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులను నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాగనోల్ల విజయ మోహన్, వైస్ చైర్మన్ గా కోడిత్యాల ప్రభాకర్ గుప్త తో పాటు పలువురు సభ్యులను నియమిస్తూ సంబంధిత వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం వంటిమామిడి మార్కెట్ కమిటీ సెక్రటరీ రేవంత్ ఆధ్వర్యంలో చైర్మన్ గా బాగనోల్ల విజయ, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త, పలువురు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించగా, అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటిమామిడి మార్కెట్ పరిధిలోని మండలాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంతోపాటు, పెద్ద ఎత్తున కూరగాయల సాగుకు సహకారం అందించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మేరకు రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి ఆర్థికంగా తోడ్పాటు అందించనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా తమపై నమ్మకం ఉంచి వంటిమామిడి మార్కెట్ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి లకు వారు కృతజ్ఞతలు



తెలిపారు. అయితే త్వరలోనే... వంటిమామిడి మార్కెట్ యార్డు ఆవరణలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరుల సన్మాన కార్యక్రమం ఉంటుందని వివరించారు. అనంతరం గజ్వేల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ బాధ్యులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు వారిని ఘనంగా సత్కరించారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



రాయపోల్, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ను బోధిస్తున్నామని వడ్డేపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు కల్పిస్తున్నామని, ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్య బోధన చేస్తున్నామని, సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని సుధాకర్, ఇంద్రసేనారెడ్డి, వరప్రసాద్, మోహన్, కరుణాకర్ అనిల్ కుమార్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు

### టిఆర్ఎస్ నాయకులు



కొండాపూర్ మేజర్ న్యూస్: సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కొండాపూర్ మండల టిఆర్ఎస్ నాయకులు. శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు రామా గౌడ్. రవి మాట్లాడుతూ తమ నేతను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రజా నాయకులు చింత ప్రభాకర్ అని తెలిపారు.

## వట్టిపల్లి మండలం ,నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్. వట్పల్లి మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై ,కే శ్రీకాంత్, బాధ్యతలు స్వీకరించినారు. ఒక సంవత్సరం కాలంగా ,ముగ్గురు నలుగురు ఎస్సైలు మండలానికి రావడం, కొన్ని రోజులు బాధ్యతలు స్వీకరించడం ,ట్రాన్స్ఫర్ కావడం జరిగింది. ఎస్సై కే శ్రీకాంత్ మాట్లాడుతూ! మండలంలో శాంతిభద్రతలు కాపాడుతానని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తానని అన్నారు ,అందరితో కలిసి మెలిసి బాధ్యతలు నిర్వహిస్తానన్నారు.

# మంత్రి కృషి ఫలితమే మారుమూల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ చేసిన కృషి ఫలితమే మారుమూల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి కారణమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామంలోనూతనంగా ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో కలియతిరిగి వైద్య సేవలు , వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వైద్య పరంగా విద్యాపరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సలహాలు సూచనలు మార్గదర్శికంగా పనిచేస్తున్నాయని తద్వారా వైద్య సేవలు విస్తృతం పరిచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు ఆందోల్ కాన్స్టెన్సీ అల్లాదుర్గ్ రేగోడు చాలా వెనుకబడిన



ప్రాంతాలుగా ఉంటాయని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని ఇంతకుముందు వైద్య సేవలు పొందడానికి సదూర ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని 20వేల జనాభా ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు వైద్య సేవలు ఎంతో మెరుగుపడతాయి అన్నారు.

సబ్ సెంటర్ ను అప్ గ్రేడ్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనిచేస్తుందని రాబోవు రోజుల్లో 24 గంటలు పనిచేసే ఆరోగ్య కేంద్రం వస్తుందన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటైన మొదటి రోజే పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించడం మౌలిక వసతులు కల్పించడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సేవలను కలెక్టర్ కొనియాడారు. ఆరోగ్య కేంద్రాన్ని సక్సెస్ గా రన్ చేయడానికి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, మెడికల్ సిబ్బందిని ఆదేశించారు.మన జిల్లాకు వైద్య ఆరోగ్యశాఖ



పరంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని రాష్ట్రం మొత్తంలో మన జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, గణనీయమైన వైద్య సేవలు, వైద్య సిబ్బంది సమయపాలనలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. మొత్తం రాష్ట్రంలోనే సంచలన సృష్టించే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూపుదిద్దుకోవడానికి వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు కృషి ఎంతో ఉన్నదని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, వైద్యాధికారులు సిబ్బంది బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ ద్వారా తెలియపరిచేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో సమూలమైన మార్పులు మన జిల్లా నుంచి ప్రారంభం కావడం దీనికి ప్రత్యేకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగాన్ని మార్గదర్శికంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సూచనలు సలహాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు సృజన, అనిలా, హరి ప్రసాద్, వైద్యాధికారిని హర్షిత,సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులు వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి - ఏపిఎం సంగీత



రేగోడు మేజర్ న్యూస్:రైతులు వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి అని ఎపిఎం సంగీత అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రేగోడు తోపాటు మండలంలోని కొత్వాల్ పల్లి ,చౌదర్పర్ పల్లి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి రకం వారి ధాన్యం ధర:2320, రెండవ రకం ధర2300 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దత్త రెడ్డి, ఏఓ జావిద్,ఎంపీడీవో సీతారావమ్మ, ఆర్ఐ ఫెరోజ్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, ఏఎంసీ డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా, ఫాజిల్, మండలం డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, దర్శన్, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో కుమ్మరి కుంట



తూప్రాన్, మేజర్ న్యూస్: మాసాయిపేట శివారులో ఏర్పాటు చేసిన హల్ది గోల్డ్ కౌంటి వెంచర్ లోని కుమ్మరి కుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి చదును చేస్తుండగా, గ్రామస్థుల నుండి అందిన ఫిర్యాదు మేరకు మాసాయిపేట తాసిల్దార్ జ్ఞానజ్యోతి సమక్షంలో వెల్దుర్తి డిప్యూటీ సబ్ ఇంజనీర్, రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులు సోమవారం సంయుక్తంగా సర్వే నిర్వహించారు. కుమ్మరి కుంటలో అక్రమ తవ్వకాలు జరిపి త్రవ్విన భూమిని గోల్ఫ్ కౌంటి తరలించినట్లు తెలిపారు. ఇట్టి శిఖం గురించి మండల సర్వేయర్ తెలుపుతూ సర్వే నెంబర్ 827 లో ఇప్పటికే సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే నెంబర్ 827 పట్టా భూమి అయినప్పటికీ సర్వే నెం. 827 పార్ట్ శిఖం కిందకు వస్తుందన్నారు. కుమ్మరి కుంట భూమి ఎఫ్టీఎల్ శిఖం కిందకు వస్తుందని, త్వరలోనే హద్దులు ఏర్పాటు చేసి, శిఖం భూమిలో అక్రమ తవ్వకాలు చేపట్టిన వారు, అట్టి శిఖం కుంటను యథావిధిగా చేయాలని, త్వరలోనే నోటీసులు జారీ చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు వద్ద సమస్యలు లేకుండా చూడాలి

**- నిర్వాహకులకు స్థానిక అధికారులకు సూచన - ధర్పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన : మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్.**

చిన్నశంకరంపేట: మేజర్ న్యూస్ : చిన్న శంకరం పేట మండలం దరిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నాగేష్ పరిశీలించారు. అనంతరంఅదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం లో తాలు గింజలు మట్టి బేడ్డలు లేకుండా ప్యాడీ క్లీనర్ లో జల్లెడ ఉపయోగించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో సేకరించిన ధాన్యాన్ని వర్షాలు పడే అవకాశం ఉంటే ధాన్యం తడవకుండా, ఐకెపి నుండి టార్పిన్ ఇవ్వాలని, ఇచ్చిన టార్పిన్ల ను కింద పైన, టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం బస్తాలకు దారాలు ఇస్తున్నారా! అని నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. ఇట్టి విషయంలో తాసిల్దార్



గాని,ఐకెపి నుండి ఏపీఎం గార్లను అడిగి దారం తీసుకోవాలని సూచించారు. లారీల కొరత ఉన్నట్టయితే తాహ సిల్దార్ కు తెలియజేయాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు అదనపు కలెక్టర్ నాగేష్ సూచించారు. ఆయనవెంట తహ సిల్దార్ అబ్దుల్ మన్నన్ ,రాజశేఖర్, నిర్వాహకులు సంతోష, జలజ, కటికే శైలజ, ఉన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజం : తహశీల్దార్ మన్నన్



చిన్న శంకరం పేట మేజర్ న్యూస్ : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని తాహా సిల్దార్ మన్నున్ తెలిపారు మండల పరిధిలోని మడూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గోపాల్ పదవీ విరమణ చేయగా సోమవారం పదవి విరమణ సభను చిన్న శంకరంపేటలో నిర్వహించారు ఈ సందర్భంగా గోపాల్ దంపతులను శాలువా పూలమాలతో సన్మానించి మెమోటోలను అందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సదానందం పోచయ్య శివప్రసాద్ శ్రీనివాస్ రెడ్డి రాములు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధరణి కంటే అత్యంత ఉత్తమమైన పోర్టల్ భూ భారతి : కలెక్టర్ రాహుల్ రాజ్

పాపన్నపేట మేజర్ న్యూస్: ధరణి కంటే అత్యంత ఉత్తమమైన పోర్టల్ భూభారతని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ సతీష్ సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ముందుగా భూభారతి చట్టం లోని ప్రభుత్వ మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా ప్రదర్శనలు ప్రదర్శన నిర్వహించారు





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూ భారతి.. చారిత్రాత్మక చట్టంలిఅని నూతన భూ భారతి చట్టంతో భూమికి భూధార్ కార్డు జారీచేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.భూ సమస్య లను పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందిస్తుందని తెలిపారు సాధాబైనామ దరఖాస్తు లను పరిష్కరించడానికి భూ భారతి ద్వారా మంచి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ పరిపాలన అధికారి వస్తారని , భూ భారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఏర్పడిందని.. ఇలా రెవెన్యూ వ్యవస్థ ను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందన్నారు అవగాహన సదస్సు లో రైతులు తెలియజేసే సలహాలు, సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవలన్నారు

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎన్నిక పారదర్శకంగా జరగాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఇందిరమ్మ ఇండ్ల ఎన్నిక పారదర్శకంగా జరగాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అధికారులను ఆదేశించారు

. రాయకోడ్ గ్రామం( మండల) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా కేటాయించాలని నిజమైన లబ్ధిదారుల ఎన్నిక జరగాలని అధికారులు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం ఉండి,వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు, వితంతువులకు, పేదవారికి నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అధికారులకు సూచించారు.ఈ యొక్క కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి ఎ. జగదీష్, ఎంపిడిఓ ఎం ఎం షరీఫ్ ఆర్డిఓ రామ్ రెడ్డి, హౌసింగ్ డిఈ రాయికోడ్ గ్రామ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలను తక్షణ పరిష్కారమే భూ భారతి చట్టం

## - వ్యక్తి కి ఆధార్ భూమికి భూదార్ : కలెక్టర్ క్రాంతి వల్లూరు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం లోని ప్రైవేట్ ఫంక్షనల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు, వేర్వేరుగా ఆర్డిఓ రామ్ రెడ్డి తాహసిల్దార్ దశరథం, సంబంధిత అధికారులు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని

తెలిపారు. సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు.సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు




రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని చెప్పారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు ఈ భూభారతి అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ భూభారతి, చట్టం వల్ల పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని ,వీటన్నిటిని వినియోగించుకోవాలని కోరారు. ఈయొక్క కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ అధికారి జగదీష్ ,రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం..

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం రామాయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, కాకి రాజయ్య, సంగెపు నారాయణ, రాగుల బాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలను తీర్చే చట్టమే భూ భారతి చట్టం : కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రైతుల భూ సమస్యలను తీర్చే చట్టమే భూ భారతి చట్టం అని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ సింధుజ, ఎంపీడీవో ఆనంద్, ఏ డి ఏ పద్మ సంబంధిత అధికారులు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా భూ భారతి చట్టంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి సందేశం, ఉ పముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారి సందేశం, రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు సందేశం రైతులకు వినిపించారు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శనలు రైతులను ఆకట్టుకున్నాయి భూ భారతి చట్టం అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని

తెలిపారు. సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూ-ర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు.గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు.సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని చెప్పారు.మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ భూభారతి చట్టంపై గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి తీసుకువచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని ,వీటన్నిటిని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆడపిల్లల రక్షణ కల్పించడం మన అందరి బాధ్యత
### : సీడీపీఓ స్వరూపరాణి

చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప రాణి తెలిపారు సోమవారం చిన్న శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ స్వరూప రాణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకుంటేనే తల్లి పిల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు పోషక విలువల గల ఆహారంపై గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు ఆడపిల్లల పట్ల చిన్నచూపు చూడకూడదన్నారు ఆడపిల్లలు లేనిది సృష్టియే లేదన్నారు ఈ సందర్భంగా పలువురు చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ %ఝఖఝఅబ% ఎంపీడీవో దామోదర్ ఐకెపి ఎపిఎం లక్ష్మీనారాయణ ఐ సి డి ఎస్ సి సూపర్వైజర్ అంజమ్మ వైద్య సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు బాలింతలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.